సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

శుక్రవారం, ఆగస్టు 30, 2024

డిజిటల్



WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి

'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'


ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్:99854 44342


## గూడూరి సీతారాం కథ పురస్కారాలు





తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : తొలితరం కథ రచయిత గూడూరు సీతారాం స్మారకర్థం అందిస్తున్న 2023 రెండవ పురస్కారం కోసం బంజారాల బతుకు చిత్రాలను కథలుగా మలిచిన ఆచార్య సూర్య ధనుంజయ్ మిర్యాలగూడ, అట్టడుగు ప్రజల వెతలు చిత్రించిన కథకుడు పిన్నంశెట్టి కిషన్ వేములవాడలను ఎంపిక చేసినట్లు మానేరు రచయితల సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు ఎలగొండ రవి గురువారం తెలిపారు. త్వరలో జరిగే కార్యక్రమంలో పురస్కారాలు అందజే స్తామని రవి, ఆడెపు లక్ష్మణ్ లు ఒక ప్రకటనలో తెలిపారు.

- ప్రజలే బాహటంగా విమర్శిస్తున్నారు..?
- నీ బాధిత సంఘమే నీ సంగతి చూస్తుంది..
- కాంట్రాక్టర్లు, బిల్డర్లు, బాధితులు ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నారు..
- బీసీ డిప్యూటీ మేయర్ కు ఇంచార్జి మేయర్‌గా అప్పగించని ఏహ్య బావం ఉన్న వ్యక్తివి నువ్వు..
- దొంగతనంగా అమెరికాకు వెళ్ళిన చరిత్ర నీది?
- నా సత్యశీలత నిజాయితీ ఏంటో ప్రజలకు తెలుసు..
- నా గురించి మాట్లాడే అర్హత నీకు లేదు..
- మేయర్ సునీల్ రావుకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హెచ్చరిక




2 లో..

# నీ పాపాలు బయటపడే రోజులు దగ్గర్లోనే ఉన్నయ్

టార్గెట్లు పెట్టి వసూలు చేసే చరిత్ర నీది.. కదా..? సునీల్‌రావు

3 లో..





మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

# ప్రణాళిక పద్ధతిలో పనులను పూర్తి చేయాలి

దుండిగల్ మున్సిపాలిటీ సాధారణ సర్వసభ సమావేశం..

## జిల్లా సాహితీ సమితి ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవం

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడుతూ మాతృభాషను సంరక్షించుకుని పద్ధతిలో అందరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. గిడుగు రామ్మూర్తి పంతుల్ని గుర్తు చేస్తూ కవిత వినిపించారు. కార్యక్రమంలో గుండెల్ని వంశీ, వెంగల అంకయ్య తదితరులు పాల్గొన్నారు.





## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

### లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు నరసాపురం ఎమ్మెల్యే సునీతారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు లబ్దిదారులకు ఎంతో ఉపయోగపడతా యని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో హత్నూర మండల్ ఎంపీడీవో శంకర్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్యాబ్ అందజేత

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** వెంకట్ పేట్ జడ్.పి.హెచ్.ఎస్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక కౌన్సిలర్ కల్లూరి రాజు చేతుల మీదుగా ట్యాబ్ అందజేశారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సాధించిన అక్షయ అనే విద్యార్థినికి కల్లూరు రాజు ట్యాబ్ అందజేశారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస రఘుపతి తన తండ్రి స్మారకార్థం పదివేల రూపాయలను ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అందించారు. మదన్ ఎన్నారై గాజుల అక్షయ అనే విద్యార్థినికి 2000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కల్లూరి రాజు మాట్లాడుతూ అత్యుత్తమ ప్రతిమ కనబరిచిన విద్యార్థులకు ట్యాబ్ లు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూసరగుపతి జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య పాల్గొన్నారు.




## అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్ అందించాలని వేతనంలో సగం జీతాన్ని పెన్షన్ గా అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమాలు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, రమణ, గణేష్ అంగన్వాడి టీచర్లు సరోజన, తులసమ్మ, కళావతి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నీ పాపాలు బయటపడే రోజులు దగ్గర్లోనే ఉన్నయ్

## టార్గెట్లు పెట్టి వసూలు చేసే చరిత్ర నీది.. కదా..? సునీల్‌రావు

**తెలంగాణ ప్రభ, (కరీంనగర్) :** మేయర్ సునీల్ రావు నిత్యం ప్రజలకు సేవ చేయడం ఏమో కానీ, నిత్యం టార్గెట్లు పెట్టి పెద్ద ఎత్తున వసూళ్ళు చేస్తున్నారని ప్రజలే బాహటంగా విమర్శిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. ప్రజలే నీ అక్రమాలను చీకడుతున్నారని, దగ్గర్లోనే నీ పాపాలు బయటపడడం ఖాయమని మండిపడ్డారు. గురువారం వెలిచాల రాజేందర్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీ డిప్యూటీ మేయర్ మహిళకు ఇన్చార్జి మేయర్ పదవి బాధ్యతలు ఇవ్వద్దన్న ఏహ్య భావం ఉన్న వాడివి నువ్వు.. నీ పార్టీ సహచరులు మాజీ మేయర్ రవీందర్ సింగ్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి, కార్పొరేటర్ కమల్జిత్ కౌర్ నీ అవినీతి మీద ఎందుకు విరుచుపడుతున్నారని ప్రశ్నించారు. నీవు నిజాయితీపరుడివే అయితే నీ పార్టీ సహచరులు ఎందుకు నిలదీస్తున్నారని పేర్కొన్నారు. భూ కబ్జా విషయంలో పోలీస్ కమిషనర్ గారి మూడో కన్ను నీ మీద పడిందని జనం కొడైకొస్తున్నారని, త్వరలోనే నీకు తగిన శాస్తి జరుగుతుందని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు సేవయేమో కానీ నిత్యం టార్గెట్లు పెట్టి పెద్ద ఎత్తున డబ్బులు దండుకుంటూ వసూల్ రాజాగా పేరు తెచ్చుకున్నామని ఆరోపించారు. జనమే ఇలా అనుకుంటున్నారని, వారే నీ వ్యవహారాన్ని బట్ట బయలు చేయనున్నారని పేర్కొన్నారు. నా సత్య శ్రీలత, నిజాయితీ ప్రజలకు తెలుసు అని, నా గురించి మాట్లాడే అర్హత సునీల్ రావుకు లేదని పేర్కొన్నారు. బిల్డర్స్, కాంట్రాక్టర్లు అంత మూకుమ్మడిగా నీ మీద ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారని. నీ వల్ల నష్టపోయిన వాళ్లు బాధితుల సంఘం పెట్టుకొని ఫిర్యాదు సంస్థలకు నీ అవినీతి వ్యవహారాలన్నీ పూసగుచ్చినట్టు ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నువ్వు చేసిన అవినీతి అక్రమాలు పాపాల పుట్ట పగిలే రోజు దగ్గర పడిందని తెలిపారు. సునీల్ రావు ముందున్నది ముసళ్ల పండుగ ఇక కాసుకో అని సవాల్ విసిరారు. అవాకులు చవాకులు పేలితే ఊరుకునేది లేదని సునీల్ రావును హెచ్చరించారు.

**ప్రజాధనం వృథా..**

కరీంనగర్ కార్పొరేషన్ స్మార్ట్ సిటీ పనుల్లో ప్రజాధనాన్ని పెద్ద ఎత్తిన దుర్వినియోగం చేసిన ఘనత సునీల్ రావు దేనని మండిపడ్డారు. అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ సునీల్ రావని, కరీంనగర్ లో ఎవరిని అడిగినా ఈ విషయం చెప్తారని పేర్కొన్నారు. సునీల్ రావు అవినీతిని ప్రభుత్వం బయటకు తీసి కక్కిస్తుందని ఆరోపించారు. తనపై అవాకులు చవాకులు పేలిస్తే ఊరుకునేది లేదని, నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న తనపై ఇష్ట రాజ్యాంగ మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తాను ఏంటో కరీంనగర్ ప్రజలకు తెలుసని, ప్రజల కష్టంలో సుఖంలో నిరంతరం అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. పాము పుట్టలో దూరినట్టు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి దూరడం సునీల్ రావుకు అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. నీకు రాజకీయ బిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, నమ్ముకున్న నాయకులను నట్టేట ముంచిన ఘనత నీకు దక్కుతుందని ఆరోపించారు. కాంగ్రెస్లో అనేక ఏళ్లు ఉండి పదవుల కోసం పార్టీ మారిన చరిత్ర నీది అని ప్రశ్నించారు. కౌన్సిలర్ గా, కార్పోరేటర్ గా ఏండ్ల పాటు పదవులు అనుభవించి నమ్మిన పార్టీని, నాయకులను మోసం చేసిన నీచ సంస్కృతి నీది కాదా అని మండిపడ్డారు. పదవి కాంక్షతోనే బీఆర్ఎస్ లో చేరి, ఆ పార్టీలో కష్టపడ్డ వారిని నట్టేట ముంచి దొడ్డిదారిన మేయర్ అయిన ఘన చరిత్ర నీది కాదా అని ప్రశ్నించారు. నీ అవినీతి, అక్రమాలు నీ వ్యవహారాన్ని కరీంనగర్ ప్రజలంతా గమనిస్తున్నారని, ప్రజలే ఛీ కొడుతున్నారని, త్వరలోనే నీకు తగిన శాస్తి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సునీల్ రావు నీతులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. బీసీ డిప్యూటీ మేయర్ మహిళకు ఇన్చార్జి మేయర్ బాధ్యతలు అప్పగించకుండా దొంగతనంగా అమెరికా పారిపోయారని వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు.



## గుమ్మడి అనాధ ఆశ్రమంలో మొక్క నాటిన సివిల్ జడ్జి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని ఎక్లాస్ పూర్ క్యాంప్ లో గల గుమ్మడి అనాధ ఆశ్రమంలో నిజామాబాద్ సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి జిల్లా న్యాయ సేనదికార సంస్థ శ్రీమతి పద్మావతి ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలోని విద్యార్థులకు మాట్లాడుతూ వారి ఆరోగ్య పట్ల వివరాలను తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆశ్రమ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కోటగిరి కరెంట్ ఏఈ నాయిని కృష్ణ, గుమ్మడి అనాధ ఆశ్రమ నిర్వాకులు నీరడి మధు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సీజనల్ వ్యాధులపై హెల్త్ క్యాంపులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని లంబాడి ఐక్యవేదిక భీమ్ ఆర్మీ నాయకులు గురువారం జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అనేక గ్రామాలలో డెంగ్యూ, విష జ్వరాలు సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న క్రమంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాలలో హెల్త్ క్యాంపులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, సుమన్, శ్రీధర్, నాగరాజ్, విజయ్, ప్రణయ్ మహేష్ పాల్గొన్నారు.

# ప్రణాళిక పద్ధతిలో పనులను పూర్తి చేయాలి

- దుండిగల్ మున్సిపాలిటీ సాధారణ సర్వ సభ సమావేశం..
- హాజరైన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని పురపాలక కార్యాలయంలో ఈ రోజు పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వసభ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణాళిక పద్ధతిలో పనులను పూర్తి చేయాలని అధికారులను వారు సూచించారు.. మునిసిపాలిటీలోని డ్రైనేజీ, మంచినీటి, ఫాగింగ్, రోడ్లు, అంతర్గత రోడ్లు, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన తరువాత మొదటి సారిగా కౌన్సిల్ సమావేశానికి హాజరైన సందర్భంగా కౌన్సిల్ సభ్యులందరూ వారిని శాలువాలతో సత్కరించారు. నూతనంగా మున్సిపల్ శాఖ ఏఈ గా బాధ్యతలు చేపట్టిన సురేందర్ నాయక్ ని శాలువాతో సత్కరించారు. నిజాంపేట్ కు బదిలీపై వెళ్లిన ప్రవీణ్ కుమార్ కి వీడ్కోలు పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కమీషనర్ సత్యనారాయణ, యంఆర్ఓ మతీన్, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, గోపాల్ రెడ్డి, జక్కుల క్రిష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్, ఆనంద్ కుమార్, రమాదేవి, రాము గౌడ్, మహేందర్ యాదవ్, కోల సాయి బాబా, మైసిగారి సుజాత వెంకటేష్, ఎల్లుగారి సత్యనారాయణ, శివనురి నవనీత మల్లేష్, నర్సింగం భారత్, పీసరి బాలమణి కృష్ణా రెడ్డి, బెంబడి వనితా బుచ్చిరెడ్డి, శామీర్ పేట సంధ్యా హనుమంత్ రావు, మాదాస్ వెంకటేష్, అర్కల అనంత స్వామి, జోసెఫిన్ సుధాకర్, ఆర్.వో సునంద, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## గుడుంబా స్థావరాలపై దాడులు

### 27 లీటర్ల గుడుంబా లీటర్లు ధ్వంసం
### 17 కేసులలో 19 మందిపై కేసులు నమోదు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** జిల్లాలో గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గురువారం నిర్వహించిన తనిఖీల్లో 133 లీటర్ల జాగిరిని నీలమట్టం చేయడమే కాకుండా, 27 లీటర్ల గుడుంబా అను స్వాధీనం చేసుకున్నారు. 17 కేసులలో 19 మంది పై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ నిషేధిత నాటు సారా తయారు చేయడం పై మండిపడ్డారు. అటవీ ప్రాంతాలలో చట్టవేదంగా వ్యవహరిస్తున్న వారిపై కఠినమైన చర్యలు ఉంటాయన్నారు.




## మేలైన వైద్య సేవలు అందించేందుకు అవగాహన

### జిల్లా వైద్యాధికారి ఎం వసంతరావు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ప్రజలకు మేలైన వైద్య సౌకర్యాలు అందించేందుకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ఏం వసంతరావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో లెవెల్ హెల్త్ కేర్ ప్రొవైడర్లకు జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్ రజిత, డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ అంజలి అల్ఫ్రెడ్, డాక్టర్ నైమ్ జాన్, డిపిఎం సురేంద్రబాబు, ఉమాదేవి, డీపీఓ సత్యనారాయణ, ఎమ్మెల్ హెచ్పి సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులకు రుచికరమైన భోజనాలు అందించాలి

### సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని కొత్తపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలను సీనియర్ సివిల్ జడ్జి, నిజామాబాద్ జిల్లా న్యాయ సేనదికార సంస్థ కార్యదర్శి పి.పద్మావతి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెడుతూ, రుచికరమైన భోజనాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కు ఆదేశించారు. గతంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాల విద్యార్థులకు కారంతో భోజనం వడ్డిస్తున్నారని ఆరోపణలు రావడంతో పాఠశాలను పరిశీలించడం జరిగిందన్నారు. అన్నంతో పాటు సాంబారు, కూరగాయలా ఫ్రై పెట్టాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జడ్జితో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లుల ఫండ్స్ పెంచాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని ఆమెకు కోరారు. ఆమె వెంట పాఠశాల ఉపాధ్యాయుడు కిషన్, ఉపాధ్యాయురాలు ఝాన్సీ విద్యార్థులు ఉన్నారు.

## నిత్యం కార్మికులతోనే ఉంటా

### కార్మికుల అన్యాయం జరిగితే సహించేది లేదు
### బీఆర్టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మేడ్చల్ మండలంలోని తూముకుంట ఏరియాలో డీసీఎం ఓనర్ యాదగిరి దగ్గర డ్రైవర్ గా హుస్సేన్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది.డీసీఎం ఓనర్ యాదగిరి కావాలని ఏదో రకంగా కారణం లేకుండా డ్రైవర్ హుస్సేన్ ని తీసివేయడం జరిగింది.డీసీఎం ఓనర్ యాదగిరి, డ్రైవర్ కి జులై నెల, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన డీసీఎం ఓనర్ యాదగిరి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావాల్సిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్కి జూలై ఒక నెల వేత్తనం రూ.28,000 ఇప్పించడం జరిగింది. డ్రైవర్ హుస్సేన్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.







## ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** మండలంలోని పెద్దలింగపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పెద్దలింగపూర్ ఆయుర్వేదిక్ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పేషెంట్లకు వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయుర్వేద కేంద్రం ఆధ్వర్యంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. డా.కళ్యాణి,నీరటి తిరుపతి, అనిల్, శారద, పంచాయతీ కార్యదర్శి మొగిలి తిరుపతి, జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

## డబ్ల్యూసీసీ చొరవ వల్లే

# కమిటీ నివేదిక సాధ్యం



మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులపై జస్టిస్ హేమ కమిటీ రూపొందించిన నివేదిక ద్వారా షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. దాంతో ఈ రిపోర్ట్‌పై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. తాజాగా దీనిపై నటి సమంత స్పందించింది. హేమ కమిటీ పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేసిన సమంత.. ఉమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ (డబ్ల్యూసీసీ) చొరవ వల్లే కమిటీ నివేదిక సాధ్యమైందని తెలిపింది. సినీ పరిశ్రమలో మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించడానికి డబ్ల్యూసీసీ కృషి అమోఘమని మెచ్చుకుంది. పని ప్రదేశాల్లో భద్రత అనేది మహిళల కనీస అవసరమని ఈ సందర్భంగా ఆమె పేర్కొంది.

"కేరళలోని డబ్ల్యూసీసీ పని తీరును నేను చాలా కాలంగా గమనిస్తున్నాను. డబ్ల్యూసీసీ నిర్ణయం వల్లే హేమ కమిటీ నివేదిక సాధ్యమైంది. ఈ రిపోర్ట్ ద్వారా పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఎన్నో ఇబ్బందులు బయటకు వచ్చాయి. సురక్షితమైన, గౌరవప్రదమైన పని ప్రదేశాలు మహిళలకు కనీస అవసరాలు. అయినా ఇప్పటికీ వీటి కోసం చాలా మంది పోరాటం చేస్తూనే ఉన్నారు. కానీ వారి ప్రయత్నాలకు ఫలితం శూన్యం. కనీసం ఇప్పటికైనా ఈ విషయాలపై తగిన నిర్ణయాన్ని తీసుకుంటారని ఆశిస్తున్నాను. డబ్ల్యూసీసీలో ఉన్న నా మిత్రులకు, సోదరీ మణులకు ధన్యావాదాలు తెలుపుతున్నాను" అని సమంత చెప్పుకొచ్చింది.